విలేఖర్లు కావలెను

జ్యోతి ప్రభంజనం దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లలో జిల్లాలకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్లు, ఆర్ సి ఇన్చార్జ్‌లు, మండల రిపోర్టర్లు కావలెను.

సంప్రదించ వలసిన నెంబర్:

7095999737,9908103501



PRGI NO:TGTEL/26/A6501

# జ్యోతి ప్రభంజనం

తెలుగు దిన పత్రిక

సంపుటి :01 సంచిక:05 ఎడిటర్: రాపోలు లింగస్వామి 29 -08 -2026 శనివారం

Printed/:Rangareddy , Published By: Hyderabad , Nalgonda, Rangareddy, Mahaboobabad, Medak,worangal,Nizamabad, Adilabad,Karimnagar,Kammam, పేజీలు:4 వెల: 2-00


## అన్నాచెల్లెళ్ల ఆత్మీయ అనుబంధానికి ప్రతీక రాఖీ పండుగ

### జ్యోతి ప్రభంజనం పత్రిక ఎడిటర్ రాపోలు లింగస్వామి నివాసంలో ఘనంగా రాఖీ వేడుకలు

హైదరాబాద్,జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి,ఆగస్టు 28: రాఖీ పండుగను పురస్కరించుకుని జ్యోతి ప్రభంజనం తెలుగు దినపత్రిక ఎడిటర్, సామాజిక కార్యకర్త రాపోలు లింగస్వామి నివాసంలో రాఖీ పండుగ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, సోదరీమణుల సమక్షంలో పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు.రాఖీ పండుగ సందర్భంగా సోదరీమణులు రాపోలు లింగస్వామికి రాఖీ కట్టి, నిండు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆయన సోదరీమణులకు పండుగ శుభాకాంక్షలు తెలియజేసి, వారి ఆశీర్వాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా రాపోలు లింగస్వామి మాట్లాడుతూ.. రాఖీ పండుగ అన్నాచెల్లెళ్ల మధ్య ప్రేమ, ఆప్యాయత, అనుబంధం, పరస్పర నమ్మకానికి ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేసే ఇలాంటి పండుగలు ప్రతి ఒక్కరిలో ఆనందాన్ని నింపుతాయని పేర్కొన్నారు.రాఖీ కట్టడం ద్వారా సోదర?సోదరీమణుల మధ్య ఉన్న ఆత్మీయతను చాటుకోవడంతో పాటు, జీవితాంతం ఒకరికొకరు అండగా నిలవాలనే భావనను ఈ పండుగ గుర్తుచేస్తుందని తెలిపారు. సమాజంలో కుటుంబ విలువలు, మానవ సంబంధాలు మరింత బలపడాలని ఆకాంక్షించారు.కుటుంబ సభ్యుల సమక్షంలో జరిగిన ఈ రాఖీ వేడుకలు ఆహ్లాదకర వాతావరణంలో కొనసాగాయి. అనంతరం







పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ పండుగను ఆనందంగా జరుపుకున్నారు.ఈ కార్యక్రమం లో సైదులు, భాగ్యమ్మ, బక్కమ్మ, వెంకటేష్, గీత, ప్రశాంత్, ప్రేమ్ కుమార్, కార్తీక్, రిత్విక్, లక్ష్మమ్మ,



యాదయ్య, చంద్రయ్య, ఆద్య తదితరులు పాల్గొన్నారు.

## రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా చేయించిన బంగారు రాఖీ కట్టిన కొండా సురేఖ



రాఖీ పండుగ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి మంత్రులు సీతక్క, కొండా సురేఖ రాఖీలు కట్టారు. కాగా, మంత్రి కొండా సురేఖ సీఎం కోసం ప్రత్యేకంగా చేయించిన బంగారు రాఖీ కట్టారు. అలాగే సీఎం మనవడికి, అల్లుడికి కూడా రాఖీ కట్టారు. పండగ వాతవరణంలో నేను ఎలాంటి కామెంట్స్ చేయను అని రాఖీ కట్టిన వెంటనే కొండా సురేఖ వెనుదిరిగి వెళ్లిపోయారు. సీఎం రేవంత్‌పై మంత్రి సురేఖ కూతురు సుస్మిత చేసిన అవినీతి ఆరోపణల నేపథ్యంలో మంత్రిని తొలగించాలని కాంగ్రెస్ నాయకులు హైకమాండ్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో సురేఖ సీఎంను కలువడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## స్నేహము. ప్రేమ అనురాగం తో ఎనుముల రేవంత్ రెడ్డికి రాఖీ కట్టిన పటేల్ లావణ్య..

సూర్యాపేట ఆగస్టు 28. సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎన్నో సంవత్సరాల నుండి అనుబంధం వారి స్నేహమే ఈరోజు వారి కుటుంబ సంబంధాలతో అనురాగాలతో రాఖీ పండుగ సందర్భంగా జూబ్లీహిల్స్ వారి నివాసంలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి పటేల్ రమేష్ రెడ్డి సతీమణి పటేలు లావణ్య రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియపరచిన పటేల్ లావణ్య. ముఖ్యమంత్రి వారిని ఆశీర్వదించి వారికి అభిమానంగా రాఖీ పౌర్ణమిశుభాకాంక్షలు చెల్లమ్మ లావణ్య కు. అందరికీ గుర్తొచ్చేది రాఖీ పౌర్ణమి అదే దీనినే రక్షాబంధన్ లేదా శ్రావణ పూర్ణిమ అని పిలుస్తారు ఇది కేవలం సోదరుల చేతికి సోదరి ఒక దారం కట్టే వేడుక మాత్రమే కాదు తోబుట్టువుల మధ్య ఉండే ప్రేమానురాగాలకు రక్షణకు పరస్పర బాధ్యతకు తీపి గుర్తు ఈరోజు సోదరీ సోదరీమణులు తమ సోదరుల క్షేమాన్ని కోరుకుంటూ రాఖీ కడితే సోదరులు తమ సోదరీమణులకు అన్నింట అండగా ఉంటామని భా సచేస్తారు.



## కేసీఆర్‌కు రాఖీ కట్టిన మహిళా నేతలు..



బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు బీఆర్ఎస్ మహిళా నేతలు రాఖీలు కట్టారు. రాఖీ పండుగను పునస్కరించుకొని శుక్రవారం ఎర్రవల్లిలోని నివాసంలో గులాబీ అధినేతకు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, తుల ఉమలు రాఖీలు కట్టారు. అనంతరం వారికి కానుకలు అందజేశారు కేసీఆర్. ఆపై ఉమ, సునీతలు ఆయన దీవెనలు తీసుకున్నారు. కేసీఆర్ శోభ దంపతులు ఉమ, సునీతను ఆశీర్వదించారు.రాఖీ పండుగ సందర్భంగా ఎర్రవల్లిలోని కేసీఆర్ నివాసానికి బీఆర్ఎస్ మహిళా నేతలు తరలివెళ్లారు. తమ అభిమాన నాయకుడు, పార్టీ అధినేత.. పెద్దన్నలాంటి కేసీఆర్‌కు తుల ఉమ, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీతలు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా వారికి కానుకలు అందించిన కేసీఆర్ దంపతులు.. ఇద్దరినీ మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు.

## రోడ్డుపై బస్సు ఆపి మరీ..

అన్నా చెల్లెళ్లు, అక్కా తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీ పండుగ సందర్భంగా ఓ సోదరి బస్సు రోడ్డుపై ఆపి మరి తన సోదరుడికి రాఖీ కట్టి తన అనురాగాన్ని చాటుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. పెద్దపల్లి జిల్లా గోదావరిఖని నుంచి హైదరాబాద్



వెళ్తున్న ఆర్టీసీ డ్రైవర్ రాజుకు కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రేణిగుంట వద్ద విధుల్లో ఉన్న తన తమ్ముడికి అక్క స్వప్న రాజీవ్ రహదారిపై బస్సు ఆపించి రాఖీ కట్టింది. ఈ ఆత్మీయమైన దృశ్యం సోషల్ మీడియాలో వైరల్గా మారింది.

## నేరాలపై లోతైన విశ్లేషణతోనే కట్టడి..

హైదరాబాద్, ఆగస్టు 28: నేరాల దర్యాప్తు,పోలీసింగ్‌లో వృత్తి నైపుణ్య ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని డీజీపీ సీవీ ఆనంద్ అధికారులను ఆదేశించారు. నేరాల సమీక్షను కేవలం గణాంకాలకే పరిమితం చేయకుండా.. ప్రతి నేరం వెనుక కారణాలు, నేరస్థుల విధానం, దర్యాప్తు తీరు, కేసుల పరిష్కారాన్ని లోతుగా విశ్లేషించాలని డీజీపీ సూచించారు. అన్ని యూనిట్ల పోలీసు ఉన్నతాధికారులతో శుక్రవారం డీజీపీ కార్యాలయంలో నిర్వహించిన అర్ధవార్షిక నేర సమీక్ష సమావేశంలో డీజీపీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఇటీవలి కాలంలో సీసీటీఎన్ఎస్‌పై ప్రత్యేకంగా దృష్టి సారించడం మూలంగా గతంలో 70?80 శాతంగా ఉన్న సీసీటీఎన్ఎస్ డేటా అప్‌డేట్.. అధికారులు,సిబ్బంది సమష్టి కృషితో 96శాతానికి చేరడం అభినందనీయమని పేర్కొన్నారు. ప్రతి నెల నిర్వహించే క్రైమ్ రివ్యూ సమావేశాలకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని డీజీపీ సూచించారు. క్షేత్రస్థాయిలో పోలీసులు పాటించాల్సిన ప్రాథమిక విధానాలను కచ్చితంగా అమలు చేయాలని, ప్రొఫెషనల్ స్టాండర్డ్స్‌ను పాటించడాన్ని అధికారులు పోటీగా తీసుకోవాలని అన్నారు. అన్ని జోన్ల డీఐజీలు, మల్టీజోన్ ఐజీలు ఇకపై ఇన్‌స్పెక్షన్ నోట్స్‌ను పరిశీలించాలని ఆదేశించారు. జిల్లాల పర్యటనలు, పోలీస్‌స్టేషన్ల తనిఖీల సమయంలో గుర్తించే అంశాలపై




3వ పేజీలో ..

# సంపాదకీయం

## కళ్యాణలక్ష్మి బంద్‌కు కాంగ్రెస్ కుట్ర!

కేసీఆర్ హయాంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కల్యాణలక్ష్మి , షాదీముబారక్ పథకాల బంద్‌కు కాంగ్రెస్ సర్కార్ కుట్రలు పన్నుతున్నది. ఈ రెండు పథకాల అమలుపై హైకోర్టు స్టే ఇచ్చింది. అర్హులైన లబ్ధిదారులకు డబ్బులు కూడా ఇవ్వకూడదని ఆదేశించింది. ఈ ఆదేశాలను తప్పకుండా పాటించాల్సిందేనని స్పష్టం చేసింది కూడా. అయితే ఏ కేసులో అయినా వాదోపవాదాల అనంతరం తీర్పు వెలువడుతుంది. కానీ ఈ రెండు పథకాల మీద వచ్చిన కేసులో వాదోపవాదాలు జరుగలేదు. పిటిషనర్ వేసిన పబ్లిక్ ఇంట్రస్ట్ లిటిగేషన్‌పై కోర్టు ఆదేశాలు వెలువడేంత వరకు సర్కార్‌కు ఐదుసార్లు కౌంటర్ వేయడానికి సమయం ఇచ్చిన తర్వాత కూడా దాఖలు చేయలేదు. ఆదేశాల తర్వాత కౌంటర్ వేసినప్పటికీ అది ఎలాంటి ప్రభావం చూపలేదు. దీంతో కోర్టు తీర్పు అనివార్యంగా పిటిషనర్‌కు అనుకూలంగా వచ్చింది.న్యాయ శాఖను కూడా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన దగ్గర పెట్టుకున్నారు. ఆయన పరిధిలో అడ్వకేట్ జనరల్, అడిషనల్ అడ్వకేట్ జనరల్, గవర్నమెంట్ ప్లీడర్ ఇలా అనేక మంది న్యాయకోవిదులు ఉంటారు. కానీ ఏ ఒక్కరూ దీనిపై స్పందించలేదు. సరైన సమయంలో కౌంటర్ వేయలేదు. జూలై 8న పిల్ నమోదైతే, ఆగస్టు 12 వరకు ప్రభుత్వం తరపు నుంచి ఎలాంటి స్పందన లేదు. ఈ కేసులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ అధికారులను ప్రతివాదులుగా పిటిషనర్ పేర్కొన్నారు. అంటే కేసు రికార్డుల్లోకి ఎక్కిన వెంటనే వివరాలు ఆ అధికారులకు చేరుతాయి. కనీసం అధికారులైనా స్పందించి కౌంటర్ దాఖలు చేయాల్సి ఉండేది, కానీ చేయలేదు. కల్యాణలక్ష్మి అమలు బాధ్యత అడ్మినిస్ట్రేటివ్ లేదా నోడల్ ఏజెన్సీ బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వద్ద ఉన్నది. కానీ ఆ శాఖ కూడా కౌంటర్ దాఖలు చేయలేదు. అంటే న్యాయశాఖ మంత్రి, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ శాఖ మంత్రులు ఐదుగురూ మౌనంగా ఉండి, కేసును నీరుగార్చే ప్రయత్నం చేసి ఈ రోజు ఆ పథకం నిలిచిపోయే పరిస్థితికి తెచ్చారు.కల్యాణలక్ష్మి పథకం బీఆర్ఎస్ హయాంలో 2014 అక్టోబర్ 2న అమల్లోకి వచ్చింది. కేసీఆర్ తొమ్మిదిన్నరేండ్ల పాలనలో సుమారు రూ.12 వేల కోట్లు ఖర్చు చేసి, సుమారు 13 లక్షల మందికి లబ్ధి చేకూర్చారు. వీరిలో 2 లక్షల మంది ఎస్టీ కుటుంబాలు రూ.1,300 కోట్లు లబ్ధి పొందాయి. ఎస్సీలు సుమారు 3 నుంచి 4 లక్షల మంది, బీసీలు 6 నుంచి 7 లక్షల మంది, 2.3 లక్షల మంది మైనారిటీలు లబ్ధి పొందారు.నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి చేరడం వల్ల మధ్యవర్తులు, అధికారులు తదితరుల ప్రమే యం లేకపోవడంతో ఈ పథకానికి ప్రజల్లో మంచి స్పందన లభించింది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఈ పథకాన్ని యథావిధిగా కొనసాగించడంతోపాటు ఈ పథకం కింద రూ.లక్షతో పాటు తులం బంగారం కూడా అందిస్తామని ఉదారంగా మాటిచ్చారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ ప్రతి నెలా ఒకే వ్యక్తికి ఉచితంగా లబ్ధి చేకూర్చే పథకాలు కావు. వివాహం చేసుకునే 18 ఏండ్లు నిండిన యువతికి ఒకసారి మాత్రమే ఆర్థిక సాయం అందించే పథకం. మిగతా పథకాలన్నింటికీ లేని అడ్డంకి కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలకే ఎందుకొచ్చింది? దీనికి గల కారణాలేంటి? తులం బంగారం ఇస్తానని ఎంతో గొప్పగా హామీ ఇచ్చినా నేటికీ ఇవ్వలేదని జనం నిలదీస్తారు కనుక ఈ పథకాన్నే లేకుండా చేసే కుట్రలకు కాంగ్రెస్ తెగబడింది.పేదలు పేదలుగానే ఉండాలి, సంక్షేమ పథకాలు మాత్రం తీసెయ్యాలి అంటే ఎలా? కల్యాణలక్ష్మి  పథకాన్ని తొలగించేందుకు యోచిస్తున్న ప్రభుత్వానికి రైతు బంధు పథకం తొలగించే దమ్మున్నదా? ఉచిత విద్యుత్తు పథకం ఆపేసే దమ్మున్నదా? అనర్హులు లేదా డబ్బున్నవాళ్లకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాన్ని వర్తింపజేస్తే లాయర్లు, కోర్టులు ప్రశ్నించాలి, శిక్షించాలి. కానీ పేదలకు ఉపయోగపడే పథకాన్ని మొత్తానికి లేకుండా చేయడం ఏంటి? లాయర్లే పేదలకు ఇందిరమ్మ ఇండ్లు కూడా వద్దంటే ప్రభుత్వం చేతులు కట్టుకొని చూస్తూ ఉంటుందా? ఉచిత బస్సు ప్రయాణం వల్ల ప్రభుత్వ ఖజానా ఖాళీ అవుతుందని ఎవరైనా కోర్టు తలుపులు తడితే నిశ్శబ్దంగా ఉంటుం దా? హైడ్రా కోర్టు ధిక్కరణ కేసులు ఎదుర్కొంటున్న అధికారులను కాపాడుతున్నట్టే కాపాడుకుంటారు కదా! మరి కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాల అమలు నిలిపివేతను ఎందుకు అడ్డుకోలేదు? సకాలంలో కౌంటర్ దాఖలు చేయలేదెందుకు? అంటే ఉద్దేశపూర్వకంగానే ఈ పథకాన్ని రద్దు చేయాలనే కుట్రతోనే ప్రభుత్వం ఉన్నట్టుగా బోధపడుతున్నది. కావాలనే ప్రభుత్వ తరపు న్యాయవాదులు కోర్టులో కౌంటర్ దాఖలుపై నిర్లక్ష్యం చేశారనే విషయం అర్థమవుతున్నది.కల్యాణలక్ష్మి పథకం సమర్థవంతంగా అమలు చేసేందుకు కేసీఆర్ పాలనాకాలంలో ఏనాడూ రాని అడ్డంకి ఇప్పుడే ఎందుకు వచ్చింది? కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఈ పథకం రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నదని ఎందుకు కోర్టుకు వెళ్లలేదు? రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 ప్రకారం ఆత్మగౌరవంతో బతికే హక్కు పౌరులకు లేదా? ఆర్టికల్ 15 క్లాజ్ 3 ప్రకారం రాష్ట్రంలోని మహిళలు, పిల్లల కోసం ఏదైనా ప్రత్యేక చట్టం లేదా అవకాశాలను రాజ్యాంగ విరుద్ధంగా, వివక్షగా చూడరాదని స్పష్టంగా ఉన్నది. రాజ్యాంగంలోని ఆదేశికసూత్రాలు ఆర్టికల్ 38, 39 ప్రకారం ప్రజ ల్లో లేదా సమాజంలో ఉండే సామాజిక, ఆర్థిక అసమానతలను రూపుమాపడం ప్రభుత్వాల బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చడంలో భాగమే కల్యాణలక్ష్మి పథకం. దీని అమలును సమానత్వానికి వ్యతిరేకంగా చూడడం సరైంది కాదు.

# నరసరావుపేటలో ఘనంగా రక్షాబంధన్ వేడుకలు

### ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడకు రాఖీలు కట్టిన బ్రహ్మకుమారీలు, కూటమి మహిళా నేతలు

నరసరావుపేట, జ్యోతి ప్రభంజనం,ఆగస్టు 28పవిత్ర రక్షాబంధన్ పర్వదినాన్ని పురస్కరించుకుని నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు క్యాంపు కార్యాలయంలో రాఖీ వేడుకలు అత్యంత ఆత్మీయంగా, ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక బ్రహ్మకుమారీల సోదరీమణులు, టీడీపీ–జనసేన–బీజేపీ కూటమి మహిళా నాయకురాళ్ళు, కార్యకర్తలు మరియు నియోజకవర్గ ప్రజలు





పెద్ద సంఖ్యలో విచ్చేసి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబుకి ఎంతో ఉత్సాహంగా, ప్రేమాభిమానాలతో రాఖీలు కట్టి శుభాకాంక్షలు తెలిపారు.బ్రహ్మకుమారీల సోదరీమణులు స్వయంగా విచ్చేసి రాఖీ కట్టి, ఆశీస్సులు అందించడంపై ఎమ్మెల్యే హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా శాంతి, రాజయోగ ధ్యానం, ఆధ్యాత్మిక విలువలను విస్తరిస్తూ బ్రహ్మకుమారీలు అందిస్తున్న నిస్వార్థ సేవలు నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. మానసిక ప్రశాంతత, సానుకూల ఆలోచనలు సమాజానికి అత్యంత అవసరమని పేర్కొంటూ బ్రహ్మకుమారీ సంస్థ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తనను సొంత సోదరుడిలా భావించి పెద్ద సంఖ్యలో తరలివచ్చి ఆశీర్వదించిన కూటమి మహిళా ప్రతినిధులకు, నియోజకవర్గ ఆడపడుచులకు, సోదరీమణులకు డాక్టర్ చదలవాడ అరవింద బాబు హృదయపూర్వక రక్షాబంధన్ శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలియజేశారు.

# రాఖీకి ఉల్లిగడ్డ కట్నం.. చెల్లెలి ప్రేమకు అన్నయ్య 'కాస్ట్‌లీ' కానుక!

హైదరాబాద్, జ్యోతి ప్రభంజనం,రాఖీ పండుగ సందర్భంగా ఓ చెల్లెలు తన అన్నయ్యకు వినూత్నంగా రాఖీ కట్టి, అందుకు ప్రతిగా అన్నయ్య కూడా వెరైటీగా ఉల్లిగడ్డ కట్టనం ఇచ్చి అందరినీ ఆకట్టుకున్నాడు.సాధారణంగా రాఖీ పండుగ సందర్భంగా చెల్లెలికి అన్నయ్య డబ్బులు, బహుమతులు ఇస్తుంటారు. అయితే ఈసారి మాత్రం ట్రెండ్‌కు భిన్నంగా " బంగారం వద్దు.. ఉల్లిగడ్డలే ముద్దు" అంటూ అన్నయ్య తన చెల్లెలికి ఉల్లిగడ్డలు కట్టనం అందించాడు.రాబోయే రోజుల్లో ఉల్లిగడ్డల ధరలు మరింత పెరిగే అవకాశం ఉందన్న అంచనాలతో, ముందుగానే ఉల్లిగడ్డలను కానుకగా ఇవ్వడం జరిగిందని అన్నయ్య సరదాగా చెప్పాడు.



ప్రస్తుతం తెలంగాణలో ఉల్లి ధరలు గతంతో పోలిస్తే పెరిగినట్లు తెలంగాణ ప్రజలు చెప్పడం జరుగుతుంది.."చెల్లెలు కట్టిన రాఖీకి విలువ కట్టలేం.. అందుకే భవిష్యత్తులో విలువ పెరిగే ఉల్లిగడ్డలనే కట్టనంగా ఇచ్చా" అంటూ అన్నయ్య నవ్వుతూ చెప్పడంతో కుటుంబ సభ్యులు కూడా సరదాగా స్పందించారు.ఈ వినూత్న రాఖీ వేడుక ప్రస్తుతం బంధువులు, స్నేహితుల్లో నవ్వులు పూయిస్తోంది. రాఖీకి నగదు, బంగారం బహుమతులకు భిన్నంగా ఉల్లిగడ్డల కట్టనం ఇవ్వడం కొత్తగా ఉందంటూ పలువురు అభినందిస్తున్నారు...

# పోలీస్ అన్నకు రాఖీ కట్టిన చిన్నారి అక్షిత!

### రక్షణకు ప్రతీకగా రాఖీ.. ఆత్మీయతతో పోలీస్‌స్టేషన్‌కు చేరిన చిన్నారి
### ఇన్‌స్పెక్టర్ శంకరయ్య కు రాఖీ కట్టి స్వీట్ తినిపించిన అక్షిత
### సోదరభావం, ప్రేమానురాగాలకు రాఖీ పౌర్ణమి ప్రతీక

అబ్దుల్లాపూర్‌మెట్, జ్యోతి ప్రభంజనం,ఆగస్టు 28 రాఖీ పౌర్ణమి పర్వదినం సందర్భంగా ఓ చిన్నారి పోలీస్ అధికారులను సోదరులుగా భావించి రాఖీ కట్టి ఆత్మీయతను చాటుకుంది. హయత్‌నగర్‌లో నివసిస్తూ ఏడో తరగతి చదువుతున్న దార్ల అక్షిత తన సోదరుడు హర్షవర్ధన్‌తో కలిసి శుక్రవారం హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్‌కు వెళ్లింది. అక్కడ ఇన్‌స్పెక్టర్ సీహెచ్.శంకరయ్యను కలిసి ఆయనకు రాఖీ కట్టి, స్వీట్ తినిపించింది. అనంతరం ఆయన ఆశీర్వాదం తీసుకుంది. పోలీసులపై చిన్నారి ఆప్యాయతరాఖీ కట్టేందుకు పోలీస్‌స్టేషన్‌కు వచ్చిన చిన్నారి అక్షితను ఇన్‌స్పెక్టర్ శంకరయ్య ఆప్యాయంగా పలకరించారు. రాఖీ కట్టిన అనంతరం చిన్నారిని ఆశీర్వదించి అభినందించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ అడ్మిన్ ఎస్‌ఐ నరసింహకు కూడా అక్షిత రాఖీ కట్టి స్వీట్ తినిపించింది. చిన్నారి చూపిన ఆత్మీయతతో పోలీస్ అధికారులు, సిబ్బంది సంతోషం వ్యక్తం చేశారు.సోదరభావానికి ప్రతీక రాఖీ పౌర్ణమిరాఖీ పౌర్ణమి సోదర?సోదరీమణుల మధ్య ప్రేమ, అనురాగం, నమ్మకం, రక్షణకు ప్రతీకగా నిలుస్తుందని ఇన్‌స్పెక్టర్ శంకరయ్య అన్నారు. రాఖీ కేవలం ఒక దారం కాదని.. ఆప్యాయత, బాధ్యత, రక్షణకు ప్రతీక అని పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో పాటు సమాజంలోని ప్రతి ఒక్కరి పట్ల ప్రేమాభిమానాలు, మానవతా దృక్పథంతో మెలగడమే పండుగల అసలు ఉద్దేశమన్నారు.చిన్నారులు మన సంస్కృతి, సంప్రదాయాలను తెలుసుకుని పండుగలను ఆనందంగా జరుపుకోవడం అభినందనీయమని అన్నారు. అక్షిత వంటి చిన్నారుల్లో ఉన్న ఆప్యాయత, పెద్దల పట్ల గౌరవం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అక్షిత, హర్షవర్ధన్‌లకు ఇన్‌స్పెక్టర్ శంకరయ్య రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు




తెలిపారు.పోలీస్‌స్టేషన్‌లో పండుగ సందడిరాఖీ పండుగ సందర్భంగా చిన్నారి అక్షిత పోలీస్‌స్టేషన్‌కు వచ్చి అధికారులకు రాఖీ కట్టడంతో అక్కడ ఆత్మీయ వాతావరణం నెలకొంది. సోదరభావాన్ని చాటే రాఖీ పౌర్ణమి వేడుకలను చిన్నారులు ఆనందంగా జరుపుకోవడం పలువురిని ఆకట్టుకుంది.

## ఘనంగా "రాఖీ పౌర్ణమి" వేడుకలు

**– జిల్లావ్యాప్తంగా పండగ వాతావరణం**
**– సందడిగా మారిన రాఖీ సెంటర్లు**
**– ప్రతి ఇంటిలో "రాఖీ" సందడే సందడి**
**– రక్షాబంధన్ వేడుకలతో మురిసిన జనం**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం):భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా శుక్రవారం "రాఖీ పౌర్ణమి" వేడుకలు ఘనంగా జరిగాయి.



రాఖీ పౌర్ణమి సందర్భంగా రాఖీ సెంటర్లు జనంతో సందడిగా కనిపించాయి.ప్రతి ఇంటిలో ఈ వేడుక వల్ల సంతోష వాతావరణం కనిపించింది.ప్రతి కుటుంబంలో అక్కాచెల్లెళ్లు సోదరులకు రాఖీలు కట్టి ఆశీర్వదించారు. పండుగ నేపథ్యంలోఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. ఉదయం 6 గంటల నుంచే ఇళ్లలో పండుగ వాతావరణం నెలకొంది.అన్నదమ్ములకు రాఖీలుకట్టి స్వీట్లు తినిపించారు. రాఖీ, ఇతర దుకాణాలు అమ్మకాలతో రదీగా మారాయి.

# అనుబంధాలకు ప్రతీక రాఖీ పండుగ

**– సంస్కృతి సాంప్రదాయాలు కాపాడాలి**
**– కుటుంబ బంధాలను మరింత బలోపేతం చేద్దాం**
**– ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం): అనుబంధాలకు ఆప్యాయతలకు ప్రతీకగా నిలిచే రాఖీ పండుగ మన సమాజంలో విశిష్టమైన స్థానాన్ని కలిగి ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం



ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. రాఖీ పౌర్ణమి వేడుకలను పురస్కరించుకుని కొత్తగూడెంలోని ఆయన నివాసంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రజా సంఘాల మహిళా ప్రతినిధులు బ్రహ్మకుమారీస్ సభ్యులు ఆయనను కలిసి రాఖీలు కట్టి మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ శ్రావణమాసంలో వచ్చే ఈ పండుగ మానవ సంబంధాలను కుటుంబ విలువలను గుర్తుచేస్తుందన్నారు. బాధ్యతల నిర్వహణలో ఎంత దూరంలో ఉన్నప్పటికీ కుటుంబ సభ్యులందరినీ ఒక్కతాటిపైకి తెచ్చే గొప్ప సంస్కృతి మన దేశంలో ఉందని పేర్కొన్నారు. సమాజంలో సోదరభావం, ఐక్యత వెల్లివిరియాలని ఆయన ఆకాంక్షించారు. తనకు రాఖీ కట్టి ఆశీస్సులు అందించిన బ్రహ్మకుమారీస్ సభ్యులకు మహిళా సమాఖ్య నాయకురాళ్లకు కార్యకర్తలకు ఆయన ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## రీ-సర్వే కార్యక్రమం వేగవంతం చేయాలి

**జాయింట్ కలెక్టర్ సంజన సింహ**

నరసరావుపేట, ఆగస్టు 28 శుక్రవారం సాయంత్రం రీసర్వే పురోగతి పైన  జాయింట్ కలెక్టర్ సంజన సింహ  కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో ఖీఆూలు, సర్వే అధికారులు మరియు తహసీల్దార్లతో సమీక్ష  సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో



వివిధ మండలాల్లో చేపడుతున్న ఫీల్డ్ స్థాయి పనులు, పెండింగ్‌లో ఉన్న అంశాలు, లక్ష్యాల సాధనపై అధికారులతో చర్చించారు.రీ–సర్వే పనులను నిర్దేశిత మార్గదర్శకాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని తహసీల్దార్లను ఆదేశించారు. పెండింగ్ పనులపై ప్రత్యేక దృష్టి సారించి, క్షేత్రస్థాయిలో సంబంధిత అధికారుల మధ్య సమన్వయంతో పనిచేయాలని సూచించారు.నిర్దేశిత గడువులోగా రీ–సర్వే లక్ష్యాలను సాధించేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.అలాగే పిజిఆర్ఎస్ లో వచ్చే  సర్వే సమస్యల పైన ప్రత్యేక ద్రుష్టి పెట్టాలి అన్నారు.

# యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవు

హైదరాబాద్, ఆగస్టు 28: వ్యవసాయ యాంత్రీకరణ పథకంలో పనిముట్లు ఖరారు చేశామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వ్యాఖ్యానించారు. యాంత్రీకరణ సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాల్లోకి జమ చేస్తామని పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలో శుక్రవారం వ్యవసాయశాఖపై మంత్రి తుమ్మల సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై మంత్రి దిశానిర్దేశం చేశారు.



ఎంప్యానెల్ సంస్థల జాబితాను హాకా అధికారులు పరిశీలిస్తున్నారని తెలిపారు.

**ఆ యాప్‌పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి..**

యూరియా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని మంత్రి స్పష్టం చేశారు. ఫెర్టిలైజర్ యాప్ సమస్యలను.. అదే రోజే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. కేంద్ర ఫెర్టిలైజర్ యాప్‌పై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. కాంప్లెక్స్ ఎరువులకూ సబ్సిడీ ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అన్నదాతలు యూరియాను అధికంగా వాడే పరిస్థితి మారాలని అన్నారు. ఆయిల్‌పామ్ సాగు విస్తరణలో వేగం పెంచాలని ఆదేశించారు. రైతులకు 2 నుంచి 3 రోజుల్లోనే ఆయిల్‌పామ్ మొక్కలు అందేలా చర్యలు తీసుకోవాలని నిర్దేశించారు.

**ఆయిల్‌పామ్ మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలి..**

డిమాండ్ ఎక్కువగా ఉన్న జిల్లాలకు మొక్కల సరఫరాలో ప్రాధాన్యం కల్పించాలని మంత్రి అన్నారు. లక్ష్యానికి రెండింతల ఆయిల్‌పామ్ మొక్కలను నర్సరీల్లో సిద్ధం చేయాలని సూచించారు. డ్రిప్ ఇరిగేషన్ ఏర్పాటును వేగవంతం చేయాలని ఆదేశించారు. 2600 రైతు వేదికలపై సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. 2 నుంచి 3 నెలల్లో రైతు వేదికలపై సోలార్ పనులు పూర్తి చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దిశానిర్దేశం చేశారు.

# తోబుట్టువులకు ప్రేమాప్యాయత, రక్షణకు ప్రతీక ఈ రాఖి పండుగ

నల్గొండ అన్నా, చెల్లెలు, అక్క, తమ్ముళ్ల అనుబంధానికి ప్రతీకగా సంవత్సరానికి ఒకసారి జరుపుకునే గొప్ప పండుగ రాఖీ పౌర్ణమి (రక్షాబంధన్) అని జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ అన్నారు. సోదరికి తన సోదరుడు కలకాలం రక్షగా, తోడుగా ఉంటాననే నమ్మకాన్ని, భరోసాను రాఖీ పండుగ ద్వారా కల్పిస్తాడని,అదే నమ్మకంతో అక్కా,చెల్లెళ్లు తన సోదరులకు రక్షాబంధన్ కడతారని తెలిపారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా శుక్రవారం నల్గొండ జిల్లా కేంద్రం పానగల్ లో ఉన్న చారుమతి అనాధాశ్రమ బాలికలు జిల్లా కలెక్టర్ ను కలెక్టర్ కార్యాలయంలో కలిసి రాఖీలు కట్టారు.సోదరీ, సోదరుల ప్రేమానుబంధాలతోపాటు, వారికి రక్షగా నిలుస్తామనే భరోసాను కల్పించే రాఖి పండుగ సందర్భంగా జిల్లా ప్రజలకు జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు .తనకు రాఖీలు కట్టిన బాలికలకు జిల్లా కలెక్టర్ స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు.



# సూర్యాపేట మీదుగా బుల్లెట్ ట్రైన్ వేయాలని నిరాహార దీక్షలు ..

### గత 14 రోజులుగా సూర్యాపేట రైతు బజార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు ..

సూర్యాపేట ఆగస్టు 28సూర్యాపేట జిల్లా కేంద్రంలో రైతు బజార్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఈరోజు 15వ రోజుకు చేరింది . సూర్యాపేట పట్టణంలో జిల్లా వ్యాప్తంగాఅఖిల భారత రైతు సంఘం నాయకులురైతులు అఖిల భారత రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మల్లు నాగార్జున రెడ్డి జిల్లా సెక్రెటరీ శంకర్ రెడ్డి తదితరులు నిరాహార దీక్షలో పాల్గొన్నారు వీరికి మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షులు సూర్యాపేట జిల్లా బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి తల్లమల్ల హసేన్ శుభాకాంక్షలు తెలిపి సంఘీభావం ప్రకటించారు .ఈ సందర్భంగా హసేన్ మాట్లాడుతూ బుల్లెట్ ట్రైన్ సూర్యాపేట మీదుగా తీసుకురావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు బుల్లెట్ ట్రైన్ రైలు మార్గం సూర్యాపేట జిల్లా ప్రజల హక్కుని ఈ మార్గం అన్ని వర్గాల ప్రజలందరికీ ప్రయోజనం కలుతుందని రైల్వే శాఖకు ఆదాయం కూడా ఎక్కువ సంఖ్యలో సమకూరుస్తుందని అన్నారు సూర్యాపేట ప్రజలు తమ హక్కుల సాధనలో పోరాట చరిత్ర కలిగిన గొప్ప యోధులని అలాంటి పోరాట యోధులు స్ఫూర్తితో రాజ్యాంగం కల్పించిన హక్కుల సాధనలో శాంతియుత పోరాటంలో సబ్బన్న వర్గాలు బుల్లెట్ ట్రైన్ సాధన కోసం గత 40 నెలలుగా పోరాటం చేస్తున్నారని కానీ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఇప్పటివరకు కూడా చీమకుట్టినట్లు లేదని ఆవేదన వ్యక్తం చేశారు కొందరి స్వార్థ ప్రజలను కోసం గతంలో ఇచ్చిన బుల్లెట్ ట్రైన్ అలైన్మెంట్ను మార్చే కుట్ర జరుగుతుందని ఆ కుట్రలను ఛేదించుటకు ప్రజలందరం భవిష్యత్ తరాల కోసం అప్రమత్తంతో మెలిగి రైల్వే సాధన కోసం ముందుకు రావాలని కోరినారు.



# సర్వేల్ కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ ఎన్నిక

### గ్రామ శాఖ అధ్యక్షుడిగా వీరమల్ల వినోద్ గౌడ్



మునుగోడు, జ్యోతి ప్రభంజనం, ప్రతినిధి,ఆగస్టు 28నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నూతన గ్రామ శాఖ అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరిగింది . సర్వేలు సర్పంచ్ చిలకరాజు చందన రాజు గారి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వీరమల్ల వినోద్ గౌడ్ ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా పబ్బతి ఆకాష్ గౌడ్ ని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ పార్టీ మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ దేవాలయ చైర్మన్లు,వార్డ్ మెంబర్లు, సింగిల్ విండో డైరెక్టర్లు, కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనడం జరిగింది. నూతనంగా ఎన్నికైన గ్రామ శాఖ అధ్యక్షులు సన్మానించడం జరిగింది.

# ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

### నూతన చైర్మన్ బాణోత్ దస్రు నాయక్

బొజ్జన్నపేట (నర్సింహులపేట), ఆగస్టు 28:జ్యోతి ప్రభంజనం, ప్రతినిధిబొజ్జన్నపేట భీమ్లా తండా మండల ఇన్చార్జి చైర్మన్‌గా బాణోత్ దస్రు నాయక్ నియమితులయ్యారు. ఆయన నియామకం పట్ల స్థానిక ప్రజలు, అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా బాణోత్ దస్రు నాయక్ తన అన్నదమ్ములతో కలిసి మండల ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మండల ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. గ్రామాల్లోని ప్రతి ఒక్కరి క్షేమ సమాచారాలు, స్థిగతులను తెలుసుకుంటూ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. మండలాన్ని అన్ని రంగాల్లో సుభిక్షంగా ఉంచేందుకు తన వంతు కృషి చేస్తానని, గ్రామ ప్రజల అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. నూతనంగా నియమితులైన ఇన్చార్జి చైర్మన్‌కు పలువురు నాయకులు, గ్రామ ప్రముఖులు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.





# నేరాలపై లోతైన విశ్లేషణతోనే కట్టడి..

**మొదటి పేజీ తరువాయి ..**

తక్షణమే చర్యలు తీసుకోవాలన్నారు. నేరాల ధోరణిని ముందుగానే గుర్తించి, అవసరమైన చోట ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు .రాష్ట్రంలో 7.15% పెరిగిన నేరాలు రాష్ట్రంలో మొత్తం నేరాల సంఖ్య మూడేళ్లలో 7.15 శాతం పెరిగింది. 2023-24లో 2,65,377 కేసులు నమోదుకాగా.. 2025-26లో 2,84,363కు చేరాయి. లక్ష జనాభాకు నేరాల రేటు 481.58 నుంచి 491.59కి పెరిగింది. మాదకద్రవ్యాల కేసులు 2023-24లో 2,026 ఉండగా.. 2025-26లో 2,960కు చేరాయి. మూడేళ్లలో 46.10 శాతం పెరుగుదల నమోదైంది. గత ఏడాదితో పోలిస్తే తీవ్ర నేరాలు గణనీయంగా తగ్గాయి. 2024-25లో 7,019 కేసులు నమోదుకాగా.. 2025-26లో 6,294కు తగ్గాయి. ఏడాది వ్యవధిలో 10.33 శాతం తగ్గుదల నమోదైంది. లక్ష జనాభాకు నేరాల రేటు 11.21 నుంచి 10.88కు తగ్గింది. తీవ్ర నేరాలు తగ్గుతున్నప్పటికీ సాధారణ నేరాలు (నాన్-గ్రేవ్) మాత్రం పెరుగుతున్నాయి. 2023-24లో 2,59,201గా ఉన్న కేసులు 2025-26లో 2,78,069కు చేరాయి. మూడేళ్లలో 7.28 శాతం పెరుగుదల నమోదైంది. మెదక్, సంగారెడ్డి, నల్గొండ, నారాయణపేట జిల్లాల్లోనూ సాధారణ నేరాలు పెరిగాయి. మత్తు పదార్థాలపై ప్రత్యేక నిఘా రాష్ట్రంలో నార్కోటిక్ కేసుల పెరుగుదల పోలీస్ శాఖకు ప్రధాన సవాలుగా మారుతోంది. 2023-24లో 2,026 కేసులు ఉండగా.. 2025-26లో 2,960కు చేరాయి. లక్ష జనాభాకు నేరాల రేటు 3.68 నుంచి 5.12కు పెరిగింది. కమిషనరేట్లలో సైబరాబాద్‌లో 266 నుంచి 508కు చేరి 90.98 శాతం పెరుగుదల నమోదైంది. 2024-25లో 31,593గా ఉన్న మహిళలు, చిన్నారులపై నేరాలు 2025-26లో 31,108కు తగ్గాయి. ఏడాదిలో 1.54 శాతం క్షీణత నమోదైంది. అయితే 2023-24తో పోలిస్తే 3.81 శాతం ఎక్కువగా ఉన్నాయి. రాష్ట్రంలో ట్రాఫిక్ నేరాలు కూడా వరుసగా పెరుగుతున్నాయి. 2023-24లో 29,130 కేసులు ఉండగా.. 2025-26లో 31,891కు చేరాయి. మూడేళ్లలో 9.48 శాతం పెరిగాయి. సైబర్, ఆర్థిక నేరాల్లో ఊరట సైబర్ నేరాలు 2024-25తో పోలిస్తే 2025-26లో 13.29 శాతం తగ్గాయి. ఆర్థిక నేరాల్లోనూ 13.28 శాతం తగ్గుదల నమోదైంది. ఈ రెండు విభాగాల్లో మూడేళ్ల కాలానికి తగ్గుదల కనిపించడం సానుకూల పరిణామంగా పోలీస్ శాఖ భావిస్తోంది. మొత్తంగా రాష్ట్ర నేరాల సరళిని పరిశీలిస్తే.. తీవ్ర నేరాలు, సైబర్, ఆర్థిక నేరాల్లో తగ్గుదల కనిపిస్తున్నప్పటికీ మాదకద్రవ్యాలు, వ్యవస్థీకృత నేరాలు, సాధారణ నేరాలు, ట్రాఫిక్ నేరాల్లో పెరుగుదల నమోదైంది.

# మోత్కూర్ లో సంగీత శిలలు..

### భిన్నమైన శబ్దాలతో ఆకట్టుకుంటున్న ఏ నేగుండు..
### మోత్కూరులోపెరుగుతున్న సందర్శకుల తాకిడి..

తుంగతుర్తి ఆగస్ట 28. తుంగతుర్తి నియోజకవర్గపరిధిలోని మోత్కూర్ మండలంలో సాధారణంగా రాళ్లను కొడితే కర్కశమైన శబ్దాలు వస్తాయి కానీ మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని కొన్ని రాళ్లు మాత్రం అందుకు భిన్నంగా సాంఘిక స్వరాన్ని వినిపిస్తూ ఆశ్చర్యపరుస్తున్నాయి మోత్కూర్ లోని కొంత ఇద్దయ్య వ్యవసాయ క్షేత్రం వద్ద ఉన్న గుండ్లు నల్ల రాళ్లు సానితులను పర్యాటకులను విశేషంగా ఆకర్షించుకుంటున్నాయి ఈ గుండ్లలోని ఒక్కో రాయిని చిన్న రాయితో తట్టినప్పుడు లోహపు గంట నాదముల వస్తుంది ఈ దశాబ్దాలకు అనుగుణంగా కొందరు లయబద్ధంగా వహిస్తుంటే మరికొందరు తమ సెల్ ఫోన్లలో రికార్డు చేసి సోషల్ మీడియాలో షేర్ చేస్తున్నారు ఈ వీడియో లు వైరల్గా మారి రోజురోజుకు సందర్శకులను రద్దీగా వస్తున్నారు. సైన్స్ ఏమంటుంది. రాయి ఆకారం పరిమాణం సాంద్రత అంతర్గత నిర్మాణంలోని భౌతిక లక్షణాల వలన కొన్ని షీలాలు కనిపించి ఇలాంటి ప్రత్యేకమైన ధోని ఉత్పత్తి చేస్తాయని నిపుణులు చెబుతున్నారు ప్రపంచంలో ఎలాంటి వాటిని సాంఘిక శిలలు అని వీడితో స్వరాలు పలికించే వాయిద్యాన్ని లితోఫోన్ అని పిలుస్తారని పేర్కొంటున్నారు. పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయాలి.. ఈ రాళ్లపై అధ్యయనం చేస్తే వీటి అంతర్గత నిర్మాణం పై మరింత స్పష్టత వస్తుందని స్థానికులు భావిస్తున్నారు అధికారులు ఈ ప్రాంతాన్ని గుర్తించి రాళ్లకు రక్షణ కల్పించాలని కోరుతున్నారు సమాచార బోర్డులు ఏర్పాటు చేస్తే భవిష్యత్తులో ఇది మంచి పర్యాటక ఆకర్షణగా మారే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. కావున ప్రభుత్వం భిన్నమైన శిల్పాలతో ఆకట్టుకుంటున్న నేనే గుండు పరిశీలన చేసి ఈ కేంద్రాన్ని పర్యాటక కేంద్రంగా మార్చాలని పలు మండలాల ప్రజలు కోరుతున్నారు.



# నేడు నూతనకల్ మండలానికి మంత్రులు రాక శాసనసభ్యులు మందుల సామేలు వెల్లడి.

### 70 సంవత్సరాల క్రితం భూములు పట్టా పాసుబుక్కులు మంత్రి చేతుల మీదుగా.

తుంగతుర్తి ఆగస్టు 28. తుంగతుర్తి నియోజకవర్గం పరిధిలోనినూతన్ కల్ మండల కేంద్రంలోని స్టేడియం సభా స్థలం వద్ద శనివారం నాడు అనగా 29.08.2026 న రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు గౌరవ శ్రీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి . మరియు రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రివర్యులు గౌరవ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి చేసీలింగ్ భూముల రైతులకు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమం ఉన్నందున అట్టి సభను జయప్రదం చేయుట కొరకు తొమ్మిది మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో శాసనసభ్యులు మందుల సామెల్ మాట్లాడు తు గత 70 సంవత్సరంల నుండి ఎర్ర పహాడ్ దొరల భూములు అమ్మి రైతులకు పట్టాలు చేయక పోవడం తో రైతులు ఇబ్బందులు పడ్డారు. గత ప్రభుత్వం 10 సంవత్సరలు రైతులను పట్టించుకోలేదు, ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు రైతుల కష్టాలు తీర్చడానికి 2000 మంది రైతు కుటుంబాలకి 3000 ఎకరాల పట్టా పాస్ బుక్కులు ఇవ్వబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం,భూ భారతి ధ్వారా రైతుల కష్టాలు తీర్చడం జరుగుతుంది అని, తెలియజేసిన,తుంగతుర్తి శాసనసభ్యులు×గౌరవ శ్రీ మందుల సామేలు . తదనంతరం రేపు జరగబోయే సభను అధిక సంఖ్యలోపాల్గొనివిజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర రైతు సమన్వయ కమిటీ సభ్యులు చెవిటి వెంకన్న యాదవ్. కాంగ్రెస్ పార్టీమండల పార్టీ అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు పలు గ్రామాల సర్పంచులు.యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ పలు అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# 50 ఎకరాల్లో క్రీడా ప్రాంగణం ఏర్పాటు

### క్రీడాకారులకు మెరుగైన మౌలిక వసతుల కల్పనకు కృషి
### జిల్లా క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీల్లో రాణించాలి
### శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు

భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం): నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి అత్యధిక ప్రాధాన్యత కల్పించి క్రీడాకారులకు అవసరమైన మెరుగైన మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తామని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. కొత్తగూడెంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో శుక్రవారం నియోజకవర్గంలోని వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు సీనియర్ క్రీడాకారులు కోచ్‌లతో



సమగ్ర స్పోర్ట్స్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బృందావనం ప్రాంతం సమీపంలో సుమారు 50 ఎకరాల విస్తీర్ణంలో అన్ని హంగులతో కూడిన సమగ్ర క్రీడా ప్రాంగణాన్ని ఏర్పాటు చేసేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామన్నారు. అథ్లెటిక్స్ ఫుట్‌బాల్ క్రికెట్ వాలీబాల్ కబడ్డీ వంటి క్రీడలకు అవసరమైన మైదానాలు కోచ్‌ల సహకారం మెరుగైన శిక్షణా సౌకర్యాలను అందుబాటులోకి తెస్తామన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి తగిన ప్రోత్సాహం అందిస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయిలో కొత్తగూడెం పేరును నిలబెడతారని పేర్కొన్నారు. మైదానాల కొరత తీర్చి క్రీడాకారులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి నిరంతరం అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సమావేశంలో జిల్లా యువజన క్రీడల అధికారి పరంధామారెడ్డి, వాసిరెడ్డి మురళీ, మహీధర్, పుట్టా శంకరయ్య, డాక్టర్ యుగేందర్ రెడ్డి, వాసిరెడ్డి నరేష్, ప్రేమ్, బావుసింగ్, వై.వి. వెంకటేశ్వరరావు, బాబ్జి, ఖాసీం, మాటపర్తి రమేష్, హనుమంతరావు, చలపతి, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

# సింగభూపాలెంకు త్వరలో గోదావరి జలాలు

### – సీతారామ ప్రాజెక్టు నీళ్లతో జిల్లా రైతాంగానికి సాగునీరు
### – చెరువుకట్ట పటిష్టతకు రూ.5 కోట్లు మంజూరు
### – టెండర్ల ప్రక్రియ పూర్తి త్వరలో పనులు ప్రారంభం
### – ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



భద్రాద్రి కొత్తగూడెం(జ్యోతి ప్రభంజనం): సింగభూపాలెం చెరువుకు అతిత్వరలోనే సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాలను రానున్నాయని అందుకు సంబందించిన ప్రతిపాదనలు సిద్దమయ్యాయని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు స్పష్టం చేశారు. సుజాతనగర్ మండల పరిధిలోని సింగభూపాలెం చెరువును శుక్రవారం ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలో నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు జలాలు స్థానిక రైతాంగానికి అందకుండా గతంలో అన్యాయం జరిగిందన్నారు. కొత్తగూడెంతో పాటు భద్రాచలం, అశ్వారావుపేట, ఇల్లందు, పినపాక నియోజకవర్గాల సాగు అవసరాలకు ఈ నీటిని మళ్లించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ప్రభుత్వంతో పలుమార్లు చర్చలు జరిపి గట్టిగా ఒత్తిడి తీసుకువచ్చామని తెలిపారు. దీనిపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించిందని వెల్లడించారు. జూలూరుపాడు మండలం వినోభానగర్ మీదుగా మండలంలోని చెరువులన్నింటినీ నింపుతూ అక్కడి నుంచి పెద్దవాగు ద్వారా సుజాతనగర్ మండలంలోని సింగభూపాలెం చెరువుకు గోదావరి జలాలు చేరేలా ప్రతిపాదనలు సిద్ధం చేశామని వీటికి త్వరలోనే పూర్తిస్థాయి అనుమతులు మంజూరు చేయిస్తామని చెప్పారు. ఇది సుజాతనగర్ పరిసర గ్రామాల రైతులకు ఎంతో ఊరట కలిగిస్తుందన్నారు. అలాగే కుంగుబాటుకు గురైన సింగభూపాలెం చెరువుకట్ట పునర్నిర్మాణానికి రక్షణ చర్యలకు రూ.5 కోట్లు మంజూరయ్యాయని ఇప్పటికే టెండర్ల ప్రక్రియ పూర్తయిందని త్వరలోనే పనులు వేగవంతం చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామని పేర్కొన్నారు. కొత్తగూడెం నియోజకవర్గంతోపాటు జిల్లాలోని రైతాంగం సాగునీటికోసం పడుతున్న కష్టాలను గుర్తించి జిల్లా రైతాంగానికి ఉపయోగపడకుండా నిర్మిస్తున్న సీతారామ ప్రాజెక్టు నిర్మాణ ప్రతిపాదనలను నిశితంగా పరిశీలించి ప్రభుత్వంతో కొట్లాడి సాగునీటిని సాధించుకోబోతున్నామని కూనంనేని స్పష్టం చేశారు. కూనంనేని వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, మేయర్ మూడ్ గణేష్, కమిషనర్



సుజాత, ఎంపిడివో భారతి, తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, అధికారులు కె.మహేశ్వరరావు, కె.చంద్రశేఖర్, శ్రావణి, స్థానిక నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్రకుమార్, భూక్యా దస్రు, కొమారి హన్మంతరావు, జక్కుల రాములు, తాళ్ల వెంకటేశ్వరరావు, ధర్మారావు, భూక్యా శ్రీనివాస్, పొదిలీ శ్రీనివాస్, మహేశ్వరరావు, గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఆనందోత్సాహాల మధ్య రాఖీ పౌర్ణమి వేడుకలు.

చిట్యాల,నల్లగొండ: ఆగస్టు 28(జ్యోతి ప్రభంజనం):చిట్యాల మండలంలోని వివిధ గ్రామాల్లో రాఖీ పౌర్ణమి వేడుకలను శుక్రవారం ప్రజలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా నిర్వహించుకున్నారు. సోదర?సోదరీమణుల ఆత్మీయ అనుబంధానికి ప్రతీకగా జరుపుకునే రాఖీ పండుగ సందర్భంగా ఇళ్లలో సందడి నెలకొంది.ఈ సందర్భంగా సోదరీమణులు తమ సోదరులకు రాఖీలు కట్టి, నుదుట తిలకం దిద్ది, మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. సోదరీమణుల నుంచి రాఖీలు కట్టించుకున్న సోదరులు వారికి ప్రేమాభిమానాలతో కానుకలు అందజేశారు. సోదరుల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని సోదరీమణులు ఆకాంక్షించారు.చిన్నారుల నుంచి పెద్దల వరకు రాఖీ పౌర్ణమి వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. వివాహం అనంతరం దూర ప్రాంతాల్లో ఉంటున్న సోదరీమణులు సైతం తమ పుట్టింటికి చేరుకుని సోదరులకు రాఖీలు కట్టి ఆత్మీయతను చాటుకున్నారు. దీంతో గ్రామాల్లో పండుగ వాతావరణం నెలకొంది.రాఖీ పౌర్ణమి సందర్భంగా సోదర?సోదరీమణుల మధ్య ప్రేమ, అనురాగం, ఆత్మీయత మరింత బలపడాలని పలువురు ఆకాంక్షించారు. సంప్రదాయాలు, కుటుంబ విలువలను ప్రతిబింబించే రాఖీ పండుగను మండల ప్రజలు భక్తిశ్రద్ధలతో, ఆనందంగా జరుపుకున్నారు.




# సామూహిక గాయత్రీధారణ మహోత్సవం.

చిట్యాల,నల్లగొండ: ఆగస్టు 28(జ్యోతి ప్రభంజనం):చిట్యాల పట్టణంలోని శివాలయంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం సామూహిక గాయత్రీధారణ మహోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పద్మశాలి సంఘం సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు దౌలతాబాద్ వాసుదేవశర్మ ఆధ్వర్యంలో శ్రీ గాయత్రీ పూజను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం యజ్ఞపవీతం (జంధ్యం) విశిష్టత, గాయత్రీ మంత్రం ప్రాముఖ్యత, ఆధ్యాత్మిక జీవనంలో గాయత్రీ ఉపాసనకు ఉన్న ప్రాధాన్యతను వివరించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ వేద మంత్రోచ్చారణల మధ్య గాయత్రీధారణ కార్యక్రమాన్ని నిర్వహించారు.సామూహికంగా గాయత్రీధారణ కార్యక్రమాన్ని నిర్వహించడం ద్వారా హిందూ ఆధ్యాత్మిక సంప్రదాయాలు, సంస్కృతి, ఆచారాలను భావితరాలకు పరిచయం చేయడంతోపాటు సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించేందుకు దోహదపడుతుందని నిర్వాహకులు తెలిపారు. కార్యక్రమం అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పాల్గొన్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షుడు జెల్లా మనోహర్, ప్రధాన కార్యదర్శి గంజి వెంకటేశం, పున్న పాండు, జెల్లా సత్తయ్య, గంజి సుధాకర్, చేపూరి శ్రీనివాస్, వలకీర్తి రమేష్, రాపోలు లక్ష్మయ్య, గంజి కృష్ణయ్య, చెరుపల్లి శ్రీనివాస్, గంజి గోవర్ధన్, కస్తూరి కృష్ణమోహన్, తడక మురళి తదితరులు పాల్గొన్నారు.



# పెద్దకాపర్తిలో ఘనంగా శ్రీ మద్దలమ్మ బోనాలు.

చిట్యాల,నల్లగొండ: ఆగస్టు 28(జ్యోతి ప్రభంజనం):చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో శ్రీ మద్దలమ్మ బోనాల కార్యక్రమాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని శ్రీ మద్దలమ్మ ఆలయంలో నిర్వహించిన ఈ వేడుకల్లో మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కాటం వెంకటేశం పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, పాడిపంటలు సమృద్ధిగా పండాలని, గ్రామంలో ఎలాంటి కష్టాలు, అనారోగ్యాలు లేకుండా ప్రజలందరూ సంతోషంగా జీవించాలని అమ్మవారిని ప్రార్థించారు.బోనాల సందర్భంగా మహిళలు సంప్రదాయబద్ధంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని ఆలయానికి చేరుకున్నారు. డప్పుచప్పుళ్లు, భక్తిగీతాల నడుమ అమ్మవారికి బోనాలు సమర్పించారు. ఆలయ పరిసరాలు భక్తులతో సందడిగా మారాయి. అనంతరం ప్రత్యేక పూజలు, మొక్కుబడుల కార్యక్రమాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు గుజ్జరి యాదగిరి, జిల్లా ప్రశాంత్, జిల్లా నరసింహ, వద్దేపల్లి మురళి, గంజి భాస్కర్, జిల్లా అనంత, కోట వెంకటేశం తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందారు.



printed and published by **Rapolu Lingaswamy**,onbehalf of printed at **SMILYS ONLINE** 6-7-48, Vanasthali Puram Shoping Complex, Dist:Rangareddy,stete:Telangana **Editor: Rapolu Lingaswamy.pone:9908103501**, PRGI **NO:TGTEL/26/A6501 Email: rapolulingaswamy01@gmail.com**